మంచినీటి కుళాయిలు ఏర్పాటు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనంద పురం మండలం లో వెల్లంకి -2 గ్రామం లో ప్రధాన మంత్రి మోదీ కేంద్ర ప్రభుత్వం నిధులు తో గ్రామంలో కులాయిలు పరిశీలించిన బీజేపీ సీనియర్ నాయకులు విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు,మండల పార్టీ అధ్యక్షులు పిల్లా విజయ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కుటుంబాలకు కుళాయి నీటీ కనెక్షన్లు, స్వచ్ఛమైన, సురక్షితమైన నీటినీ అందించడం మే జలజీవన్ మిషన్ ముఖ్య ఉద్దేశం 80% పైగా గ్రామీణ కుటుంబాలకు ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు ప్రతి ఇంటికి తాగునీరు అందేలా 2800 కోట్లు ఈ బడ్జెట్‌లో ఆంధ్ర ప్రదేశ్‌కి కేటాయించారన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ నాయకులు డి.పి.జే.ఎస్. వి.రత్నం, ఇంటి సత్తిరాజు, సూర్యనారాయణ, కృష్ణ, స్థానిక బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులపై ఆశీలు వసూలు ఆపివేయాలి

జోనల్ కమిషనర్‌కు ఆ సంఘం నేతలు వినతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు సారధ్యంలో బుధవారం జీవీఎంసీ జోనల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వీధి విక్రయిదారులపై రోజువారి వసులు చేస్తున్న ఆసీలు వెంటనే రద్దు చేయాలని, జీ.వీ.ఎం.సీ సూర్య భాగ్ జోన్ 4 కమిషనర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వెంకటేశ్వరరావు తెలిపారు. కాన్వెంట్ మార్కెట్, రామకృష్ణ థియేటర్ రైతు బజార్ ప్రధానంగా పూర్ణ మార్కెట్, చౌల్ట్రీ నుంచి పూర్ణ మార్కెట్ ఇతర ఏరియాలను అనేక ప్రాంతాల్లో రోజువారు ఆశీలు వసూలు చేస్తూ కాంట్రాక్టర్లకు జీవీఎంసీ అధికారి యంత్రాంగం అనుమతులు ఇచ్చినందు వల్ల జీవీఎంసీ కి ఆదాయ వనరులుగా ఉన్న వీధివిక్రయదారులపై కాంట్రాక్టు దాడి ఆగాలని రోజువారి వసూలు చేస్తున్న నిధులు వేసిన టెండర్‌లో పది రూపాయలని వందల వసూలు చేస్తున్న రోజువారి ఒక్కొక్కరి దగ్గర ఆగడాలన్నీ ఆగాలని వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు మండిపడ్డారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి వీధి వ్యాపారుల బ్రతుకుతెరువులపై ఇబ్బందులు కలగజేయవద్దని వారికి స్వేచ్ఛ కలిగించాలని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కో కన్వీనర్ భీంపల్లి రాము, ఏఐటీయూసీ విశాఖ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాసరపు సత్య నారాయణ పాల్గొని వినపత్రం అందజేశారు.

బడ్జెట్ సమావేశాన్ని ఏర్పాటు చేయండి : మేయర్‌కు సీపీఎం కార్పొరేటర్ వినతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : 2025 మార్చినెల ముగింపుకు వచ్చినా సరే ఇప్పటి వరకు జీవియంసి 2025-26 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ ఆమోదం కొరకు కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడం తీవ్ర ఆందోళన కలిస్తున్నదని, ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే జీవియంసి ప్రత్యేక బడ్జెట్ సమావేశం నిర్వ హించాలని బుధవారం నగర మేయర్‌కు సిపిఎం పార్టీ 78వ వార్డు కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం- 1955 ప్రకారం మహా విశాఖ నగర పాలక సంస్థ ఆర్థిక సంవత్సర బడ్జెట్ మార్చినెలలోపు కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేసి ఆమోదింపజేయాలి. స్టాండింగ్ కమిటీ బడ్జెట్ ప్రతిపాదనను ఆమోదించినప్పటికీ నేటి వరకు ప్రత్యేక బడ్జెట్ కౌన్సిల్ సమావేశం నిర్వహించ లేదన్నారు. ఈ సందర్భంగా మేయర్ ని వెంటనే బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరగా జీవియంసి బడ్జెట్ సమావేశం మార్చి 22 లేదా 29వ తేదీలలో నిర్వహించాలని జీవియంసి ఇన్చార్జి కమీషనర్ గా ఉన్న జిల్లా కలెక్టర్ ని 15-3-2025న వ్రాతపూర్వకంగా కోరినట్లు నగర మేయర్ తెలియజేశారు. కాని నేటి వరకు జిల్లా కలెక్టర్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుకు చర్యలు తీసుకోక పోవటం చట్ట విరుద్ధం అన్నారు. జీవియంసి కౌన్సిల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయవద్దని రాష్ట్ర టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తున్నదనీ, ఇది హేయమైన చర్య అని, మీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం జీవియంసి లోని 25 లక్షల ప్రజల ప్రయోజనాలను దెబ్బతీయటం కూటమి ప్రభుత్వానికి తగని పని అన్నారు. జీవియంసి బడ్జెట్ ఆమోదం కాకపోవడంతో ఏప్రిల్ నుండి వేతనలు, ప్రజాపనులు, మౌలిక వసతులు తదితర అన్ని పూర్తిగా నిలిచిపోతాయి. జీవియంసి ఆర్థిక లావాదేవీలు, పరిపాలనా ప్రక్రియ పూర్తిగా స్థంభించిపోతుందన్నారు. కనుక రాష్ట్ర కూటమి ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయ చర్యలు విడనాడి జీవియంసి ప్రత్యేక బడ్జెట్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుకు సహకరించాలని డిమాండ్ చేస్తున్నాను. జిల్లా కలెక్టర్ వెంటనే మార్చి 30లోపు జీవియంసి ప్రత్యేక బడ్జెట్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కోరు చున్నాను. నగర మేయర్ తమ యొక్క విచక్షణా ధికారులు ఉపయోగించి తక్షణం కౌన్సిల్ సమావేశ తేదీ నిర్ణయించి అమలకు పూను కోవాలని కోరుచున్నాను.. అలాగే తక్షణం కౌన్సిల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం నిర్వహించాలని మేయర్‌కి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

బడ్జెట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటుపై కలెక్టర్‌కు మేయర్ లిఖిత పూర్వక లేఖ

కలెక్టర్ నిర్ణయం కోసం ఎదురుచూపు...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ యొక్క బడ్జెట్ సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరం సంబంధించి ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయాలని మార్చి 15వ తేదీన విశాఖ జిల్లా కలెక్టర్‌కు వినతి సమర్పించామని ఆయన ఇంతవరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీ జరుగుతున్నందున మార్చి 22, 29 తేదీల్లో శాసనసభకు మరియు పార్లమెంటుకు సెలవు ఉన్నందున శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు నగరంలో ఉంటారని, ఆ సమయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జీవీఎంసీ ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయాలని, ఆయన నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని మేయర్ తెలిపారు.

జీవో 30పై చర్చకు సమావేశం నిర్వహించాలి : ఎమ్మెల్యే గణబాబు

విశాలాంధ్ర - గోపాలపట్నం : ప్రభుత్వం విడుదల చేసిన జీవో 30 పై ప్రజల నుండి వస్తున్న వినతులు పరిష్కా రానికి సమావేశం నిర్వ హించాలని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం విశాఖలో అరవై వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలిచ్చిందని గుర్తు చేశారు అయితే జీవో నెంబర్ 30 ప్రకారం కొంతమంది లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేందుకు కొన్ని సమస్యలు ఉత్పన్న మౌవుతున్నాయని, వీటిని పరిష్కరించి పేదలకు మేలు చేయడం కోసం చర్చ జరగాల్సి ఉందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు దీనిపై సానుకూలంగా ఉన్నట్లు గతంలోనే ప్రకటించారని విశాఖలో సమావేశం నిర్వ హించడానికి ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలోని అనేక పట్టణాల్లో కాలు వలు చెరువుల్లో ఇల్లు నిర్మించుకున్న వారికి ఉప శమనం కలిగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - సాగర్‌నగర్ : రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించేందుకు టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఏఈఓ జగన్మోహనాచార్యులు తెలిపారు. ఆ రోజు ఉదయం 5 గం.ల నుండి 5.30 ని.ల వరకు సుప్రభాతం, ఉదయం 5.30 ని.ల ఎండి 7 గం.ల వరకు తోమాల సహస్ర నామార్చన, మొదటి గంట నిర్వహించి, 7 గం.ల నుండి 12 గం.ల వరకు భక్తులకు సర్వ దర్శన 0 కల్పించనున్నారు. అదే విధంగా ఆరోజు ప్రత్యేకంగా భగవత్ అన కాజ్ఞ, విశ్వక్సేనారాదన, పుణ్యాహవచనం, సధ్యోంకురార్పణం, హెూవ ఎం. ఉత్సవ మూర్తులకు అష్టోత్తర శత కలశ స్నపనం. పూర్ణాహుతి, అక్షతారోపణం నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గం.ల నుండి 6 గం.ల వరకు మాఢ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం. పలు ఆధ్యాత్మిక కా ర్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగు తున్న కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ పనులను జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ బుధవారం పరిశీలించారు. కొండపైన, కొండ దిగువన నిర్మాణంలో ఉన్న వివిధ కట్ట డాలను పరిశీలించి వారి ప్రస్తుత స్థితి గతులు తెలుసుకున్నారు. సాధ్య మైనంత త్వరగా పనులు పూర్తీ చేయమని ప్రసాద్ స్కీమ్ పనుల గుత్తేదారు సంస్థ నేతలతో కలెక్టర్ అన్నారు. అదేవిదంగా రానున్న స్వామివారి వార్షిక తిరు కల్యాణ మహెూత్సవాలు, నిజరూప దర్శనం (చందన యాత్ర) కు వచ్చే భక్తుల సౌకర్యాలు, పార్కింగ్ ఏర్పాట్లు చకచకా చేయాలని ఇంచార్జ్ ఈఓ కె సుబ్బారావు, ఈఈ లు శ్రీనివాసరాజు, రాంబాబు, డి.ఈలు హరి, సూరి బాబు తదితర అధికారులు, సిబ్బందికు ఆశించారు. పిదప సింహాద్రి నాధుని కలెక్టర్ దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఐదవ వార్డ్‌లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

సుమారు రూ.12 లక్షల నిధులతో రోడ్లు, కాలువలు మంజూరు

విశాలాంధ్ర - కొమ్మాది : ఐదవ వార్డ్ పరిధి మారికవలస లో సుమారు 12 లక్షల నిధులతో చేపట్టబోతున్న రోడ్లు, కాలువలు పనులకు ఈరోజు కార్పొరేటర్ మొల్లి హేమలత భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్ హేమలత మాట్లాడుతూ మారికవలసలో ఇప్పటికే 20 లక్షల నిధులతో రోడ్లు కాలువలు నిర్మించడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న ప్రాంతాల్లో కూడా ఈరోజు రోడ్లు కాలువలు వేయడం జరుగుతుందని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారంతో వార్డులో చాలా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని,కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వార్డ్‌లో సుమారు 13 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు కూడా మొదలు పెట్టామని, ఇంకా వార్డులో చాలాచోట్ల రోడ్లు కాలువలు మెట్ల మార్గాలు నిర్మించాల్సి ఉందని దశలవారీగా అన్ని పనులు పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. అనంతరం గ్రామస్తులు కార్పొరేటర్ మొల్లి హేమలత కు ధన్యవాదాలు తెలియజేస్తూ చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు,మాజీ కార్పొరేటర్ మాన్యాల సోంబాబు, ముచ్చి రామనాయుడు, జనసేన నాయకులు దేవర శివ, మిత్తాన రమణమ్మ, రాజు, చంటి, సూరిబాబు రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో వైఎస్సార్ పేరు తొలగింపు సరికాదు

విశాలాంధ్ర - కొమ్మాది : విశాఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో వైఎస్సార్ పేరు తొలగింపు సరికాదని, పేరును తక్షణమే పునరుద్ధ రించాలని, వైఎస్సార్సీపీ నాయకులు, క్రీడాకారులు కోరారు. పేరు తొలగింపు వార్త విని పీ.ఎం.పాలెం డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ క్రికెట్ స్టేడియం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న దివంగత,ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి వంకాయల మారుతీప్రసాద్, జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిల్లా సూరిబాబు, మహిళా విభాగం జిల్లా కార్యవర్గ సభ్యులు చేకూరి రజని, నాగోతి తాతారావు, పీవీజీ అప్పారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పెంద్ర అప్పన్న తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ అమర్ రహే..వైఎస్సార్ పేనును పునరుద్ధరించాలి. క్రీడా స్ఫూర్తి కాపాడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం క్రికెట్ స్టేడియం యాజమాన్య ప్రతినిధికి వినతి పత్రం అందజేశారు. విశాఖ అభివృద్ధిలో వైఎస్సార్ ముద్రని ఎవ్వరూ చెరుపలేరని, ఐటీ సెజ్, జేఎన్ఎన్ ఎయూ ఆర్ఎం కాలనీలు. బీఆర్ఎస్ రోడ్డు ఇలా చెప్పుకుంటే విశాఖ అభివృద్ధి రాష్ట్రాభివృద్ధిలో 104, ఆరోగ్యశ్రీ, 108 ఇలా ఆయనఎన్నో సేవలుకి గుర్తింపుగా 2009లో అనేక మంది క్రీడాకారులు డిమాండ్ మేరకు ఈ స్టేడియంకి వైఎస్సార్ పేరును పెట్టడం జరిగిందని చెప్పారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ మహానేత జ్ఞాపకాలు, పేరును మరమ్మత్తులు పేరుతో తుడిచి వేయాలనుకోవడం సరికాదని, వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. స్టేడియం పేరును యాజమాన్యం తక్షణమే పునరుద్ధరించాలని కోరారు.

గోపాలపట్నంలో రోడ్డు ప్రమాదం.. వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి. బుధవారం జీవీఎంసీ 92 వ వార్డు గోపాలపట్నం కొత్తపాలెం మదాలు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఘటనా స్థలం వద్దనే ఓ వ్యక్తి కుప్పకూలిపోయాడు స్థానికులు108 సమా చారం అందించగా వచ్చిన సిబ్బంది పరీక్షించి అప్ప టికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం తెలుసు కున్న గోపాలపట్నం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు పోలీసులు తెలిపిన వివరాలు ఎన్నెటి గోవిందరావు వయసు 58 పోర్ట్ ఉద్యోగి పండా క్వార్టర్స్ నాకు సింహాచలం గోపాలపట్నం కాగా మిత్రులకు భార్య ఒక కుమార్తె ఉన్నారు.

రాష్ట్రంలో ఉపాధి ఆర్థిక వృద్ధికి ఎంఎస్ఎంఈ మూలస్తంభాలు

మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ ఎంఈ) సంస్థలు రాష్ట్రంలో ఉపాధి పెంపుదల, ఆర్థిక వృద్ధికి మూలస్తంభాలు అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అభి వర్ణించారు. స్వర్ణ ఆంధ్ర 2047 డాక్యు మెంట్‌లో ఎంఎస్ఎంఈ రంగాన్ని మెరుగు పరిచేందుకు 10 కీలక సూత్రాలను రూపొందిం చినట్లు ఆయన తెలిపారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల ఎదు గుదల, ఆవిష్కరణల ప్రోత్సాహం కోసం "ఎగుమతికి ఎంఎస్ ఎంఈ లకు సాధికారత అభివృద్ధి, ఆవిష్కరణల దిశగా వర్క్‌షాప్ విశాఖపట్నం నోవాటెల్ హెూటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరై, ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. 2001లో రాష్ట్రంలో సింగిల్ విండో యాక్ట్ ప్రవేశపెట్టి పారిశ్రామిక అనుమతుల సులభీ కరణకు పునాదిని వేశామని, అప్పటి నుంచి దీన్ని పటిష్టంగా కొనసాగిస్తున్నామని వివరించారు. ఎగుమతుల పెరుగుదల రాష్ట్ర లక్ష్యాలు 2023-24లో రాష్ట్రం నుంచి 1,63,000 కోట్ల రూపాయల ఎగుమతులు జరిగాయని వెల్లడించిన మంత్రి, ఉత్పత్తి ప్రామాణీకరణ ద్వారా ఎగు మతులను మరింతగా పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ 2047 డాక్యుమెంట్ రూపకల్పనలో ఆంధ్రప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోందని, ముఖ్య మంత్రి స్వర్ణ ఆంధ్ర 2047 ద్వారా గ్రామ స్థాయి నుంచి పారిశ్రామిక ప్రగతికి అవసరమైన వ్యూహాలను రూపొందిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ హరేందిర్ ప్రసాద్, నీతి అయోగ్ సీనియర్ అడ్వైజర్ సంజీత్ సింగ్, ఎంఎస్ఎంఈ చైర్మన్ శివశంకర్ పాల్గొని ప్రసంగించారు.

జోన్ 2లో విస్తృతంగా పన్నులు వసూలు

విశాలాంధ్ర - పీఎంపాలెం : జీవీఎంసీ మధురవాడ జోన్ -2 పన్ను వసూళ్లలో భాగంగా జోనల్ కమీషనర్ కనక మహాలక్ష్మీ, అసిస్టెంట్ కమిష నర్ రామ్ నారాయణ ఆధ్వర్యంలో సాగర్ నగర్‌లో ఆస్తి పన్ను బకాయిదారులతో మాట్లాడి కె.వి.ఆర్ డెవలపర్స్ మరియు పి కిషోర్ కుమార్ వద్ద నుండి 4,36, 900 అలాగే అండర్ కన్స్ట్రక్షన్స్ అపార్ట్మెంట్ నిర్మాణం వివిల్టి మెజర్స్ బుగుపల్లి ఇన్ఫ్రాస్ట్ ఎక్స్ప్రెస్ శ్రీధర్ గారి వద్ద నుండి 13,10,940 రూపాయలు వసూళ్లు చేయడమైనది, జోన్ -2లో ఇంటి పన్ను బకాయి ఉండటం వలన ఎండాడ ప్రాంతంలో పన్ను బకాయిదారుల ఇంటి కొళాయి డిస్కనెక్షన్ చేయబడినది. ఎస్.అప్పయ్యమ్మ 90,262, ఎస్ చిన్న తల్లి 57, 806 రూపాయలు ఎండాడ ప్రాంతంలో ఎం ఎస్ఎల్ అండ్.టి రియాల్టీ ప్రైవేట్ లిమి టెడ్ వారు ఖాళీ స్థలం పన్ను 3,38,31,600, పన్ను చెల్లించకుండా మారికవలస వద్ద ఆస్తిని జప్తు చేయబడినది. అడ్మిన్లు ఈశ్వరరావు నారాయణమూర్తి శ్రీధర్, శివప్రసాద్, గిరిధర్,సుధీర్, సాయి మనోహర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సయ్యద్ సుబాన్ పాల్గొన్నారు. జోనల్ కమిషనర్ కమిషనర్ కనక మహాలక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ రామనారాయణ మాట్లాడుతూ మధురవాడ జోన్ -2 పురప్రజలు పన్ను బకాయి దారులు త్వరగా త్వరగతిన ఇంటి పన్ను కొల్లాయి పన్ను చెల్లించవలసిందిగా కోరారు.

ఐపీఎల్ మ్యాచ్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 24, 30వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరిగే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి సమన్వయం లోపం లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. క్రికెట్ క్రీడాకారులు బస, రవాణా తదితర ఏర్పాట్లపై జాగ్రత్తగా ఉండాలని, వారికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వీక్షకులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని, సాధారణ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, దీనిపై పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చీ, డీసీపీలు, ఏసీపీ, ఐపీఎల్, జీవీఎంసీ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శ్రమశక్తి నగర్‌లో బస్సు షెల్టర్ ప్రారంభించిన కార్పొరేటర్

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు పరిధిలోని శ్రమశక్తి నగర్ లో నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ను స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు బుధవారం ఉదయం ప్రారం భించారు. శ్రమశక్తి నగర్ వెల్ఫేర్ ఫండ్ నుండి శ్రమశక్తి నగర్ ఫస్ట్ లేఅవుట్ ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మించారని, ఇది ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఈ సందర్భంగా కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వాసము వెంకటేశ్వర రావు (చిన్నా జి),రమణ మూర్తి,వి.శంకర ప్రసాద్, జనార్ధన రావు, గజపతి, శ్రీ జి.జగన్నాథ స్వామి, శ్రీ హరి, ధర్మరాజు, శ్రీకాంత్, శంకరరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ విక్రయాన్ని రద్దు చేయాలి

- అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జేఏసీ డిమాండ్

- 20 నుంచి కరపత్రాలు పంపిణీ - ఏప్రిల్ 1న మహాధర్నా



విశాలాంధ్ర - విశాఖ : మోడీ ప్రభుత్వం స్టీల్ ప్లాంటుకు రూ.11,440 కోట్ల ప్యాకేజీ ఇచ్చి స్టీల్ ప్లాంటును ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కుట్ర పన్నుతున్నదని, ఈ కుట్రను కూటమి ప్రభుత్వం ఆపాలని అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ చైర్మన్ బి.నాగభూషణం, కన్వీనర్ ఎస్.కనకారావులు డిమాండ్ చేశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంటు స్ట్రాటజిక్ సేల్ రద్దు నిర్ణయాన్ని కేంద్రం పార్లమెంటులో ప్రకటించాలని, కాంట్రాక్టు కార్మికుల తొలగింపును ఆపాలని, ప్లాంటుకు సొంత గనులు కేటాయించాలని కోరుతూ బుధవారం జగదాంబ వద్ద ఉన్న సిఐటియు కార్యాలయంలో విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జేఏసీ సమావేశం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె. అచ్యుతరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నేతలు ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇచ్చిన ప్యాకేజీ డబ్బును ప్లాంటు ఉత్పత్తికి, యంత్రాలకు, ముడి సరుకులకు, కార్మికుల జీతభత్యాలకు చెల్లించకుండా రూ.6700 కోట్లు ఇతర అప్పులు తీర్చారని, జీఎస్టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం రూ.500 కోట్లు వెనక్కి తీసుకుందని తెలిపారు. మిగిలింది 3 వేల కోట్లకు పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులను తొలగించాలని, పూర్తి ఉత్పత్తి, రాబట్టాలని షరతులు పెట్టారన్నారు. స్టీల్ ప్లాంట్ లో 1100 మంది పర్మినెంట్ కార్మికులను వీఆర్ఎస్ పేరుతో ఇంటికి పంపుతున్నారని, 5400 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించేందుకు సిద్ధపడ్డారని తెలిపారు. ఇప్పటికే 960 మందిని పాసులు రెన్యువల్ చేయకుండా విధులకు హాజరుకాకుండా నిలిపివేశారన్నారు. తక్షణమే కాంట్రాక్టు కార్మికులందరినీ యధావిధిగా విధుల్లోకి కొనసాగించాలని ఏ ఒక్కరినీ విధుల నుంచి తొలగించరాదని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత గనులున్నాయన్నారు. సొంత గనులు లేనిది విశాఖ స్టీల్ ప్లాంట్ మాత్రమే అన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంటుకు సొంత గనులు కేటాయించకుండా అనకాపల్లి జిల్లాలో ఇంకా నిర్మాణం కాని ఆర్సెలర్ మిట్టల్ కంపెనీకి సొంత గనులు కేటాయించాలని మోడీని ముఖ్యమంత్రి అడగడం చూస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఆయనకు ఉన్న ప్రేమ ఏమిటో అర్థవుతుందన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. స్టీల్ ప్లాంట్ పై మోడీ ప్రభుత్వ కుట్రలు ప్రజలందరికీ తెలిసేలా ఈ నెల 20 నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలు, బస్టాండ్లు, బజార్లు, ప్రజల నివసించే ప్రాంతాలలో లక్షలాది కరపత్రాలు పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జేఏసీ ఏర్పడి 4 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఏప్రిల్ 1న జీవీఎంసీ వద్ద నిర్వహిస్తున్న శిబిరంలో వందలాది మందితో మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్టీల్ ప్లాంటు రక్షణ కోసం జరుగుతున్న పోరాటంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. స్టీల్ ప్లాంటు కాంట్రాక్టు కార్మికుల పోరాటానికి జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్, ప్రభుత్వ రంగ పరిశ్రమల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూసి వెంకటరావు, సి.ఎఫ్.టి.యు.ఐ. నాయకులు సురేష్, రమణ, లక్ష్మి, హెచ్ఎంఎస్ నాయకులు ఉరుకూటి అప్పారావు, సుహాసిని, స్టీల్ ప్లాంట్ అఖిల పక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు నమ్మి రమణ, వివి రమణ, వంశీకృష్ణ, జి.రమణ, జీవీఎంసీ యూనియన్ అధ్యక్షులు నూకరాజు, శ్రామిక మహిళా నాయకులు పి.మణి, ఏ.సీతాలక్ష్మి, వీఎంఆర్డీఏ యూనియన్ నాయకులు వి.కృష్ణారావు, ముఠా కార్మిక సంఘం నాయకులు ఎం.సుబ్బా రావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సంతోష్, హాస్పిటల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై.రాజు, విశాఖ పోర్ట్ అండ్ డాక్ యూనియన్ నాయకులు కె.సత్యనారాయణ, మత్స్యకార కార్మిక సంఘం నాయకులు కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహానేత వైయస్సార్ పేరును దుర్మార్గంగా తొలగిస్తున్నారు

కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మహానేత వైయస్సార్ పేరును ప్రతి చోటా దుర్మార్గంగా తొలగి స్తున్నారని, ప్రజల గుండెల్లో కొలువైన వైయస్సార్ ను తొలగించగలరా అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. బుధవారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైయస్సార్ పేరు చూస్తే కూటమి ప్రభుత్వం కంగారు పడు తోందన్నారు. అంతర్జాతీయ స్టేడియంకు వైయస్ఆర్ పేరు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. వైయస్సార్ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ 20న స్టేడియం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వ హిస్తు న్నామని హెచ్చరించారు. రాష్ట్రంలో వైయస్ఆర్ పేరు లేకుండా చేయాలనే దుర్మార్గమైన ఆలోచనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వరుసగా వైయస్ఆర్ పేరు ఎక్కడ ఉంటే అక్కడ తొలగిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలి, వైయస్సార్ అనే బ్రాండ్ కనిపించకుండా చేయాలన్న కుతంత్రమే కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయగానే నాగార్జున యూనివర్సిటీలో ఉన్న వైయస్సార్ విగ్రహాన్ని నేలమట్టం చేశారు. బాపట్ల జిల్లా వేమూరులో వైయస్సార్ విగ్రహానికి నిప్పంటించారు. చివరికి అత్యంత ప్రతిష్టాత్మకమైన పీఎంపాలెంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకి ఉన్న వైయస్సార్ పేరును తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ హెల్త్ యూనివర్సిటీకి వైయస్సార్ పేరును తీసేశారు. వైయస్ జగన్ సీఎంగా ఉండగా సీతకొండను అభివృద్ధి చేసి వైయస్సార్ వ్యూ పాయింట్ పెడితే అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత దుర్మార్గంగా దాన్ని కూడా తొలగించారన్నారు. వైయస్సార్ జిల్లా పేరును మార్చారన్నారు. వైయస్ జగన్ సీఎంగా ఉండగా విజయవాడ నడిబొడ్డున 150 అడుగుల అంబేడ్కర్ విగ్రహం, మ్యూజియం నిర్మిస్తే దానిపైనా వైయస్ జగన్ పేరును తీసేశారు. గోడల మీద వైయస్సార్ పేరును తొలగించగలరేమో కానీ, ప్రజల హృదయాల్లో ఆయనకున్న స్థానాన్ని తొలగించలేరన్నారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిన దివంగత వైయస్సార్ లక్షల మంది పేదలకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. చంద్రబాబు గతంలో మూడుసార్లు సీఎంగా పనిచేసి కూడా కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టలేకపోయాడు. జగన్ సీఎం అయ్యాకనే ఆ పనిచేసి ఎన్టీఆర్‌కు సమున్నత గౌరవం కల్పించారన్నారు. ప్రభుత్వం ఇలాగే ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. జిల్లా వైయస్సార్సీపీ శ్రేణులతో ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు స్టేడియం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం, అనంతరం నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, ప్రజలు, పార్టీ శ్రేణులు ఆ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. పేరు మార్పుపై ప్రభుత్వం, ఏసీఏ తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని వైయస్సార్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష, జరిమానా

విశాలాంధ్ర - పెందుర్తి : మద్యం సేవించి వాహనాలు నడిపిన ఏడుగురు వ్యక్తులను కోర్టులో హాజరు పరిచినట్లు పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నర్సింగ్ రాజు తెలిపారు. వారిలో ఆరుగురుకు ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున 60 వేలు జరిమానా, విజయనగరం జిల్లాకు చెందిన ఒక వ్యక్తికి నాలుగు రోజులు జైలు శిక్ష న్యాయమూర్తి విధించారని ఆయన తెలియజేశారు.

విశాలాంధ్ర
పేజి : 2
విశాఖపట్నం
గురువారం 20, మార్చి, 2025

హాప్ డైలీ అవుట్‌లెట్ ప్రారంభించిన హట్సన్

విశాలాంధ్ర – విశాఖపట్నం : భారతదేశపు ప్రముఖ ప్రైవేట్ రంగం డైరీ కంపెనీ హట్సన్ ఆగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ నేడు భీమవరం లో 4000 వ హాప్ డైలీ అవుట్ లెట్ ను ప్రారంభించింది. వినియోగదారులకు నేరుగా ఉన్నతమైన నాణ్యత మరియు తాజాదనం గల డైరీ ఉత్పత్తులను అందించేయడం లక్ష్యంగా అవుట్లెట్ ను ఏర్పాటు చేశామని హట్సన్ ఆగ్రో ప్రొడక్ట్ ప్రతినిధి ఆర్.జి. చంద్రమోగన్ చెప్పారు. హాప్‌పి డైలీ ఎక్స్ క్లూజివ్ స్టోర్స్ కంపెనీ యొక్క రిటైల్ విస్తరణ వ్యూహంలో భాగంగా ఉన్నాయన్నారు. అరుణ్ ఐస్ క్రీమ్‌లు, ఆరోక్య, హానోవర్ సహా విస్తృత శ్రేణి బ్రాండ్స్‌ను అందిస్తుందన్నారు. ఈ స్టోర్స్ ఐస్ క్రీమ్‌లు, తాజా పాలు, పెరుగు, మజ్జిగ, పనీర్, యోగర్ట్, చాకొలెట్స్, జ్యూసెస్, వెన్న ఇంకా ఎన్నింటినో విక్రయి స్తుందన్నారు. ప్రత్యక్ష వినియోగదారు సేల్ మాత్రమే కాకుండా హాప్ డైలీ అవుట్‌లెట్స్ తమకు సమీపంలో ఉన్న రీటైల్ అవుట్‌లెట్స్‌కు కూడా సరఫరా చేస్తాయన్నారు.

పారదర్శకంగా మార్కెట్ బహిరంగ వేలం

వేములవలస మహాత్మా గాంధీ మార్కెట్ వేలం 1 కోటి 39 లక్షలు

వేలం దక్కించుకున్న పతివాడ. పుష్పలత

విశాలాంధ్ర – ఆనందపురం : వేములవలస మహాత్మా గాంధీ రోజువారి మార్కెట్ వేలం బుధవారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం వద్ద బుధవారం నిర్వహించారు. సీల్డ్ టెండర్ ఓపెన్ వేలం ద్వారా నిర్వహించారు. షీల్డ్ టెండర్ల ద్వారా పతివాడ పుష్పలత 1 కోటి 39 లక్షలకు వేలాన్ని సొంతం చేసుకున్నారు. బహిరంగ వేలం పాటలో రె2 వ పాటదారుడు పతివాడ. అప్పలరాజు 1 కోటి 37 లక్షల 5 వేలు రూపాయలకు వేలం పాటవరకు వెళ్లారు. అనంతరం సీల్డ్ టెండర్ను ఓపెన్ చేయగా పతివాడ పుష్పలత ఒక కోటి 39 లక్షలు ఉండడంతో హెచ్చుపాటదారుడిగా ఖరారు చేశారు. వీటికి అదనంగా జీఎస్టీ 18.5శాతం25 లక్షల 71 వెయ్యి 500 రూపాయలు చెల్లించాలని, డిపిఓ తెలిపారు. గత ఏడాది 9 నెలలకు గాను కోటి 26 లక్షలకు వెన్ని శంకర్రావు దక్కించుకున్నారు. ఈ పాటలో 22 లక్షలు డిపాజిట్ చేయాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే వేలం పాటలో పాల్గొన్నారు .

పలు సమస్యలపై డిపిఓ శ్రీనివాసరావుకి వినతి

వేములవలస పూల మార్కెట్లో మౌలిక సదుపాయాలు సమకూర్చి సహకరించాలని పాటదారులు డిపిఓ కోరారు . అలాగే స్థానిక రైతులకు మార్కెట్లో ప్రైవేట్ చేసుకోవడానికి స్థలం కేటాయించక రోడ్డుపైనే అమ్మకాలు సాగిస్తున్నారని , ట్రాఫిక్ సమస్య నిరంతరం ఏర్పడునందున, స్థానిక రైతులు కూరగాయలు అమ్ముకోవడానికి తగుఅనుగుణంగా స్థలం కేటాయించాలని రైతులు తెలిపారు. షెడ్లు లేకపోవడంతో రైతులు వ్యాపారస్తులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వీటి పై తక్షణమేచర్యలు తీసుకోవాలన్నారు .మార్కెట్ లోనికి పశువులు వచ్చి కాయగూరలను ధ్వంసం చేస్తున్నాయని రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. నిరంతరం జరుగుతున్న పూల మార్కెట్ కు విద్యుత్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. మార్కెట్లో స్థలం తక్కువగా ఉన్నదని ప్రత్యన్నాయి చర్యలు చేపట్టి వెసులుబాటు కల్పించాలని కోరారు. సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ మార్కెట్లో మాలిక వసతులు కల్పనకు కృషి చేస్తానన్నారు. అలాగే మార్కెట్లో కూరగాయలు అమ్మకం దారులు ప్రతి ఒక్కరు రోజువారి ధరల పట్టికను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిపిఓ కు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు మేర ధరల పట్టికలు ఏర్పాటు చేసి ఆసీలు వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లంక కొండమ్మ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రావు, ఈ ఓపిఆర్‌డి సత్యనారాయణ, స్థానిక కార్యదర్శి రామకృష్ణ నాయుడు, శ్రీరామ్ మూర్తి(బాబి) పాల్గొన్నారు.

గంజాయి కొరకు వ్యక్తి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

విశాలాంధ్ర – విశాఖ క్రైమ్ : గంజాయి ఇవ్వలేదనే నెపంతో ఓ వ్యక్తిని హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు జడ్జి వి.గోవర్ధన్ తీర్పు వెల్లడించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి: గంజాయి ఇవ్వలేదనే నెపంతో ముంచింగిపుట్టు మండలం సంత వీధి లో ఏడాది కిందట జరిగిన వంతల బలరాం హత్య కేసుకు సంబంధించి విశాఖపట్నం 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు వ్యక్తి కి యావజ్జీవ కారాగార శిక్ష, రూ. 2000 జరిమానా విధించింది. ఈమేరకు న్యాయమూర్తి వి.గోవర్ధన్ తీర్పు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన మేరకు.. అంబల్వాడి గ్రామ పంచాయతీ. ఒడిపి జిల్లా, కర్జాడ రాష్ట్రానికి చెందిన నిందితుడు మోహన పూజారి సాధువుగా ముంచింగిపుట్టు ప్రాంతంలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 03.03.24న సుమారు 11.30 గంటలకు ముంచింగిపుట్టు మండలం సంతవీధి గ్రామానికి చెందిన మృతుడు వంతల బలరాం ఇంటికి వచ్చి అతని భార్య వంతల జమునను గంజాయి కావాలని అడిగాడు. అనంతరం మృతుడు వంతల బలరాం తో పాటు మరో వ్యక్తి నిందితుడు మోహన పూజారి ని వివరాలు అడిగి అతను ఆ ప్రాంతానికి చెందిన వాడు కాదని గుర్తించి గంజాయి వంటివి ఇక్కడ ఉండవుఅని అతడిని మళ్లీ వస్తే కొడతామని హెచ్చరించి మందలించి అక్కడినుండి పంపించి వేశారు. ఆ తర్వాత మళ్లీ సా.3 గంటలకు సాధువు మోహన పూజారి వంతల జమున ఇంటి వైపు వచ్చి గంజాయిని అడిగాడు. మృతుడు వంతల బలరాం నిందితుడిని మళ్లీ ఈ ప్రాంతానికి ఎందుకు వచ్చావని అడిగాడు .కోపంతో నిందితుడు మోహన పూజారి తన సంచిలో ఉన్న పదునైన కత్తి ని తీసుకుని తనను కొట్టడానికి ప్రయత్నించిన వంతల బలరాం కదువులో ,ఎడమ కాలర్ బోన్ పైన మెడపై కత్తితో బలంగా పొడిచి దారుణంగా హత్య చేశాడు.24 మంది సాక్షులను విచారించిన కోర్టు నిందితుడిపై అభియోగాలు నిర్ధారణ కావడంతో మోహన పూజారికి జీవితఖైదు విధించడంతో పాటు రూ. 2000 జరిమానా విధించారు. కేసును పర్యవేక్షిస్తూ సాక్షులను కోర్టులో హాజరు పరచడంలో సీఐ. ఎస్.రమేష్, ముంచింగిపుట్టు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ. కే రవీంద్ర కృషి చేయగా అడిషనల్ పీపీ వడ్లపాటి దేవానంద్ రావ్ వాదనలు వినిపించారు.

ప్రతి విద్యార్థి 21వ శతాబ్దపు నైపుణ్యాలు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర – కొమ్మాది : ప్రతి విద్యార్థి 21వ శతాబ్దపు నైపుణ్యాలు అలవర్చుకోవాలని, జీవితంలో ఎటువంటి విపత్తునైనా జీవన నైపుణ్యాలతో ఎదుర్కోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టేటి రవి పిలుపునిచ్చారు. నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'నన్హీ కలి' ప్రాజెక్టు ద్వారా శిక్షణ పొందిన 955 మంది విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి నెలలో ఈ విద్యార్థులకు పది రోజులపాటు వికసించే పుష్పాలు ప్రాజెక్టు ద్వారా జీవన నైపుణ్యాలపై స్మార్ట్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. వారికి ప్రశంసా పత్రాలు, వాటర్ బాటిల్స్ తో పాటు ప్రతిభ కనబరిచిన వారికి మేమంటోలు, బ్యాగ్స్ బహుమతి ప్రధాన కార్యక్రమం బుధవారం పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న ప్రతి విద్యార్థి ఒక శక్తి అని, అది శారీరక బలంతోనే కాకుండా మేధస్సుతో కూడా నిరూపించవలసిన అవసరం ఉందని, అటువంటి లక్షణాలు విద్యార్థులు పెంపొందించుకోవాలని అన్నారు. నాంది ఫౌండేషన్ అందించిన బహుమతులను విద్యార్థులకు పాఠశాల కమిటీ చైర్మన్ అచ్యుతరావు మరియు సభ్యులు ప్రధానోపాధ్యాయులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంది ఫౌండేషన్ వాలంటీర్లు హైమావతి, దేవి, పావని, అనిత, ఉపాధ్యాయులు చుక్క స్వామి, దాసరి నాగేశ్వరరావు, సునీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన

విశాలాంధ్ర – విశాఖ క్రైమ్ : విశాఖపట్నం మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని పైడా మహిళా కళాశాల మరియు ప్రిజం కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 300 మంది విద్యార్థినులకు స్వీయ రక్షణ పై అవగాహన కల్పించడంతో పాటు, మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ యొక్క ప్రత్యేకతలు, ఉపయోగాలు వివరించారు. విద్యార్థినులకు యాప్ డౌన్‌లోడ్ చేసి, దాని వినియోగ విధానం గురించి పూర్తిగా అవగాహన కల్పించారు. అదనంగా, మహిళల రక్షణ కోసం ఒక ఆత్మరక్షణ శిక్షణ శిబిరం ను కూడా ఏర్పాటు చేయగా, ప్రొఫెషనల్ కరాటే కోచ్ ఆధ్వర్యంలో విద్యార్థినులు కీలకమైన రక్షణ పద్ధతులు, వ్యూహాలు నేర్చుకున్నారు. ఈ శిక్షణ ద్వారా వారు ఏదైనా అనుకోని ప్రమాద స్థితిలో నుంచి బయటపడే మార్గాలను అభ్యసించారు.

ప్రపంచ క్షయ నివారణ వారోత్సవాలు

విశాలాంధ్ర – గోపాలపట్నం : గోపాలపట్నం ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో గల రూరల్ హెల్త్ సెంటర్ సింహాచలం పరిధిలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో ప్రపంచ క్షయ నివారణ వారోత్సవాలు భాగంగా క్షయ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు వ్యాధి నివారణ చర్యలు అందరూ పాటించ చాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మరియు జిల్లా క్షయ నివారణ అధికారి గారి ఆదేశాలు మేరకు ఈ కార్య క్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భా గంగా శ్రీకృష్ణ పురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధి కారి డాక్టర్ మహిత గోపాలపట్నం ట్రీట్ మెంట్ యూనిట్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ వానపల్లి శ్రీనివాస రావు, టీబీ హెల్త్ విజిటర్ కాసా వెంకట్, శ్రీనివాస్, ఆశ కార్యకర్త ఉమా వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

రిలయన్స్ క్యాపిటల్‌ను కొనుగోలు చేసిన ఐఐహెచ్ఎల్

విశాలాంధ్ర – విశాఖపట్నం : రిలయన్స్ క్యాపిటల్ కొనుగోలుతో, ఇండస్ఇండ్ ఇంటర్నేషనల్ హెూల్డింగ్స్ లిమిటెడ్ (ఐఐహెచ్ఎల్) 2030 నాటికి 50 బిలియన్ డాలర్ల విలువను లక్ష్యంగా పెట్టుకుందని ఇండస్ఇండ్ ఇంటర్నేషనల్ హెూల్డింగ్స్ చైర్మన్ అశోక్ హిందూజా తెలిపారు. రిలయన్స్ క్యాపిటల్ కొనుగోలు, అప్పులు ఉన్న సంస్థ యొక్క మూడేళ్ల సుదీర్ఘ రిజల్యూషన్ ప్రక్రియను పూర్తి చేసిందని ఆయన ప్రకటించారు. ఇండస్ఇండ్ ఇంటర్నేషనల్ హెూల్డింగ్స్ లిమిటెడ్ (ఐఐహెచ్ఎల్) బిడ్ మొత్తాన్ని రుణదాత యొక్క ఎస్క్రో ఖాతాకు బదిలీ చేసిందని, నిర్వాహకుడి నుండి మేనేజ్‌మెంట్‌ను స్వాధీనం చేసుకోవడం బుధవారం జరిగిందన్నారు. మారిషస్‌కు చెందిన ఐఐహెచ్ఎల్ రిలయన్స్ క్యాపిటల్ (ఆర్‌సిఏపి) పరిష్కారం కోసం రూ.9,650 కోట్ల బిడ్‌తో విజయవంతమైన సూటర్‌గా అవతరించిందన్నారు. తరువాత, రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ (ఆర్ జి ఐ సి) సాల్వెన్సీని పెంచడానికి కంపెనీ రూ. 22 కోట్లు చెల్లించిందని, ఇది బిడ్ మొత్తానికి పైగా ఉందని చెప్పారు.

ప్రజా సంకల్ప వేదిక జిల్లా, నియోజకవర్గ కమిటీల నియామకం

విశాలాంధ్ర – ఆనందపురం : ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు మండల పరిషత్ కార్యాలయం పెందుర్తి. విశాఖపట్నం జిల్లా లో ప్రజా సంకల్ప వేదిక జిల్లా కమిటీలు నియోజకవర్గ కమిటీ నియామకం కార్యక్రమం జరుగుతుందని స్టేట్ గ్రీవెన్స్ సెల్ వైస్ ప్రెసిడెంట్. ఉత్తరాంధ్ర రీజనల్ ఇంచార్జ్ బంగారాజు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్ప వేదిక ముఖ్య ఉద్దేశం ప్రజలకు చట్టాల పైన అవగాహన కల్పించడం రాజ్యాంగంలో ఉన్న హక్కులను తెలియజేయడం బాధ్యతలను తెలియజేయడం . ప్రజలను చైతన్య పరచడం. ప్రజా సంకల్ప వేదిక యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు చట్టాల పైన అలాగే వారి హక్కుల పైన అవగాహన ఉన్నప్పుడు వారు వంచనకు గురికారు తమను తాము రక్షించుకుంటారు. ప్రజాసంకల్ప వేదికలో సభ్యులుగా చేరడానికి సభ్యులు ఎటువంటి సభ్యత రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఒక్క రూపాయి కూడా చందా ఇవ్వనవసరం లేదు. సభ్యులకి సంస్థ కూడా ఒక రూపాయి జీతభత్యాలు చెల్లించదు. ఈ సంస్థలో ఎటువంటి ఆర్థిక లావాదేవీలు జరగవు. నిస్వార్థంగా చట్ట పరిధిలో ప్రజలకు సేవ చేసే ప్రతి ఒక్కరు కూడా అర్హులే. ఇందులో తొమ్మిది రకాల కమిటీలు ఉంటాయి. (1) హ్యూమన్ రైట్స్ కమిటీ (2) గ్రీవెన్స్ సెల్ కమిటీ (3) యాంటీ కరప్షన్ కమిటీ(4) మీడియా %c% జర్నలిజం కమిటీ (5) ప్రజా చైతన్య కమిటీ (6) న్యాయ విభాగం కమిటీ (7) సోషల్ మీడియా కమిటీ(8) మహిళా శిశు సాధికారిక కమిటీ (9) ఆర్.టి.ఐ కమిటి లు ఉంటాయి ఒక్కొక్క కంటికి 20 మంది చొప్పున సభ్యులు ఉంటారు ఈ కమిటీలలో సభ్యులుగా చేరాలనుకునేవారు ఈనెల 23 వ తారీఖున పెందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో జరిగే కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో మార్చి 22న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర – పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో మార్చి 22 న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఆదర్శ్ డిగ్రీ కళాశాల, నిర్మన్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న జాబ్ మేళా ఆ రోజు ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. మేళాలో 14 కంపెనీలు డబ్ల్యూ ఎన్ ఎస్ అమెజాన్, కాన్సెంట్రిక్స్, యొకోహామా, హ్యుందాయ్ మొబిస్, పాలగని, విప్రోస్, సెన్సాకోర్ మెడికల్ కిట్స్ కంపెనీ, జేకే ఫెన్నర్ ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ కంపెనీ, ఎంఆర్ఎఫ్ మ్యానుఫాక్చర్ కంపెనీ, అపెక్స్, ఫాక్స్‌కాన్ హియర్ ఐర్స్ కంపెనీ, వరుణ్ మోటార్స్, శ్రీరామ్ ఫైనాన్స్ తదితర కంపెనీల ప్రతినిధులు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని చెప్పారు. బీపీఓ జాబ్స్, ఐటీఈఎస్ జాబ్స్, కస్టమర్ సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ మొదలైన వాటిలో ఉద్యోగాలు భర్తీ చేస్తారని, డిగ్రీ, ఐటిఐ, ఇంటర్, టెన్త్ ఉత్తీర్ణత అర్హత గలవారు మేళాకు హాజరవ్వవచ్చునని తెలిపారు జీతం ఏడాదికి 1.5లక్షల నుండి 2.5లక్షల వరకు ఉంటుందన్నారు. ఈ ఉద్యోగాలు కోసం ఏ కళాశాలకు చెందిన డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువత, స్త్రీలు పురుషులు పాల్గొనవచ్చునని వెల్లడించారు. ఈ సువర్ణ అవకాశాన్ని యువత, డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వినియోగించు కోవాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఎల్లప్పుడూ ముందు వుంటుందని ఆదర్శ్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ టి ధియోఫిలస్ తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9154938472, 9154938478 లలో సంప్రదించాలని సూచించారు.

మన ఇంటి పిచ్చుకలను మనమే కాపాడుకోవాలి

డాక్టర్ వియస్ కృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయబాబు పిలుపు

విశాలాంధ్ర – విశాఖ సిటీ : మన ఇంటి పిచ్చుకలను మనమే కాపాడుకోవాలి అని డాక్టర్ వియస్ కృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి విజయ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం కళాశాల లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ఆధ్వర్యంలో " ప్రపంచ పిచ్చుకల దినోత్సవం" సందర్భంగా పిచ్చుకల కు గూళ్ళు, మంచి నీటి పాత్రలు ఏర్పాటు చేసిన తర్వాత ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పక్షుల కోసం నీరు అందుబాటులో ఉంచాలన్నారు. పిచ్చుకల కోసం గూళ్ళు ఏర్పాటు చేయాలి. బియ్యం పిండితో ముగ్గులు వేయాలని కోరారు. గ్యాస్ ముగ్గుతో ముగ్గులు వేస్తే పర్యావరణానికి నష్టం అని అన్నారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ గడిచిన 25 సంవత్సరాలుగా తాము పిచ్చుకలకు గూళ్ళు, పక్షులు, వన్య ప్రాణులు కోసం మట్టి పాత్రలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిచ్చుకలు ప్రకృతి ఆధారంగా పండించే పంటలకూ, మానవాళి మనుగడకూ ఉపకరిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి జయ, బోటనీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎస్ పద్మావతి, టీచింగ్ ఫాకల్టీ డాక్టర్ ఎం హెచ్ డి పద్మావతి, డాక్టర్ స్వామినాయుడు, డాక్టర్ రామలక్ష్మణ్, సుజాత, ఆంధ్రా యూనివర్సిటీ సోషల్ వర్క్ విద్యార్థులు కేదార్నాథ్, టి నిఖిత, వి.భానుప్రసాద్, గ్రీన్ వాలంటీర్లు జె రాజేశ్వరి, బి కృష్ణ కుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు.